నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30.5^{0}
కనిష్ఠం 6.5^{0}

ఆదిలాబాద్

మంగళవారం 2, జనవరి 2018 ntnews.com ntadilabad.com పేజీలు : 16

3

కరెంటు సంబురం

- అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుక
- 24 గంటల విద్యుత్ సరఫరా
- ఆనందంలో రైతులు
- సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు



దేశంలో ఏ రాష్ట్రంలో అమలుకాని విధంగా మనరాష్ట్రంలో ప్రభుత్వం వ్యవసాయరంగానికి నిరంతరం విద్యుత్‌ను సరఫరాను ప్రారంభించింది. దీంతో జిల్లాలోని రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. జిల్లా వ్యాప్తంగా ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. వానాకాలం, యాసంగి పంటలను సాగుచేస్తూ కుటుంబాలను పోషించుకుంటారు. సమైక్య రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్తు కొరత కారణంగా రైతులకు ఉపాధి కరువయ్యేది. కనీసం మూడు, నాలుగు గంటలు కూడా కరెంటు ఉండేది కాదు. దీంతో వేసిన పంటలు ఎండిపోయి బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లేవారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు 24 గంటల మెరుగైన విద్యుత్తు సరఫరాను ప్రారంభించింది. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

- ఆదిలాబాద్ / నమస్తే తెలంగాణ ప్రతినిధి

13

ఆలయాలు కిటకిట



- భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు
- ప్రత్యేక పూజలు చేసిన ప్రజలు



జిల్లా కేంద్రంలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

అర్హులందరికీ 'డబుల్' ఇళ్లు

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమశాఖ మంత్రి జోగు రామన్న
- జైనథ్‌లో 2బీహెచ్‌కే పరిశీలన

11

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమశాఖల మంత్రి జోగు రామన్న అన్నారు. జైనథ్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇళ్లను ఆయన సోమవారం పరిశీలించారు. గూడులేని పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. మండలంలో ఇళ్ల స్థలాలు ఒకే ప్రదేశంలో ఉంటే లబ్ధిదారులకు మోడల్ కాలనీలను నిర్మించి ఇస్తామన్నారు. నూతనంగా 1000 ఇళ్లను నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. కాలనీలో రోడ్లతో పాటు మురికి కాలువలు, లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

- జైనథ్



జైనథ్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలిస్తున్న మంత్రి

తెగ తాగేశారు..!



- కొత్త సంవత్సరం వేళ మందేసి చిందేసిన యువత
- జిల్లాలో ఒక్క రోజే రూ.2.20 కోట్ల మద్యం విక్రయాలు
- ఎక్సైజ్ శాఖకు పది రెట్ల ఆదాయం
- జోరుగా స్వీట్లు, మాంసం అమ్మకాలు

13

పాత ఏడాదికి టాటా చెప్పేందుకు.. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు యువకులు భారీ ఏర్పాట్లు చేసుకున్నారు. ఆదివారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మందు, విందుల్లో మునిగితేలారు. జిల్లాలో ఒక్కరోజే రూ.2.20 కోట్ల విలువైన మద్యాన్ని తాగేశారు. ఇది గత ఏడాదితో పోలిస్తే దాదాపు రూ.కోటి అదనం. ఎక్సైజ్‌శాఖకు ఒక్కరోజులోనే పది రెట్ల ఆదాయం సమకూరింది. దీనికితోడు మాంసం అమ్మకాలు పెరిగాయి. స్వీట్ షాపులు జనంతో కిక్కిరిసిపోయాయి. అర్ధరాత్రి వేళ యువత మందేసి చిందేసి కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు.

- ఆదిలాబాద్ అర్బన్ / నమస్తే తెలంగాణ

చెట్టును ఢీకొని దగ్ధమైన కారు

- శబరిమలకు వెళ్తుండగా ..
- అయ్యప్ప భక్తులకు తృటిలో తప్పిన ప్రమాదం
- ప్రమాదంలో పలువురికి గాయాలు



చెట్టును ఢీకొని కాలిపోతున్న మారుతి వేగనార్ కారు

ఖానాపూర్: ఖానాపూర్ సమీపంలో సోమవారం సాయంత్రం అపశృతి చోటు చేసుకుంది. నిర్మల్ నుంచి శబరిమల అయ్యప్ప స్వామి దర్శం కోసం ఐదుగురు అయ్యప్ప స్వాముల బృందం మారుతి వెగనార్‌లో వరంగల్‌కు బయలుదేరింది. రాత్రి 10.30 గంటలకు వరంగల్ నుంచి చెంగనూర్‌కు రైలులో వెళ్లడానికి కారులో బయలు దేరారు. ఖానాపూర్‌కు సమీపానికి రాగానే వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టగా కారులో మంటలు వ్యాపించాయి. అయ్యప్ప స్వాములు హుటాహుటిన వాహనం నుంచి బయటకు రావడంతో గాయాలతో బయటపడ్డారు. స్థానికులు గమనించి వారిని 108 అంబులెన్సుల్లో ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించి ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం నిర్మల్‌కు తరలించారు. ఈ ప్రమాదంలో అయ్యప్పస్వాములు గజేందర్, రవికుమార్, సంజీవ్, శ్రీకాంత్, రవీందర్ గాయపడ్డారు.స్థానిక అయ్యప్ప ఆలయ గురుస్వామి శ్రీపిసుపాటి వెంకట పాపారావు, ఎంపీపీ ఆకుల శోభారాణి, మాజీ సర్పంచి ఆకుల శ్రీనివాస్, గురుస్వాములు కొత్తపెల్లి సురేశ్‌కుమార్, కారింగుల కిషన్, శెట్టి శ్యాంమోహన్‌రావు, ఎండీ జహీర్, సతీష్, శోభన్ వైద్యసేవల్లో సహకరించారు. ఘటనా స్థలాన్ని సీఐ ఆకుల అశోక్, ఎస్సై వినయ్ సందర్శించి కేసు నమోదు చేశారు.







ప్రమాదంలో గాయపడ్డ అయ్యప్ప భక్తులు

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

నిర్మల్ టౌన్ : రైతులకు సోమవారం నుంచి 24 గంటల విద్యుత్తు సరఫరా చేయాలని ఆదేశించడంతోపాటు విద్యుత్తు ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్‌ను అందిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై ఈ సంఘం జిల్లా అధ్యక్షుడు రేగుంట రాజేశ్వర్ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విద్యుత్‌ను 24గంటల పాటు రైతులకు అందిస్తామని చెప్పారు. 2018 ఏప్రిల్ నుంచి రావాల్సిన వేతన బకాయిలను ఇవ్వాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మున్నూరుకాపు కార్యవర్గం ఎన్నిక

పెంబి: మండల కేంద్రంలో సోమవారం మున్నూరుకాపు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షుడు పుప్పాల బాపయ్య ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా పుప్పాల నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా సుతారి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల రమేశ్, కోశాధికారిగా ఐదు విజేందర్, సభ్యులుగా రాజన్న, ముత్తన్న, దాసన్న తదితరులు ఎన్నికయ్యారు.

నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

ఖానాపూర్: స్థానిక విద్యానగర్ వాటర్ ట్యాంకు ఏరియాలో ప్రభుత్వం రూ. కోటితో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంగళవారం ఉదయం ప్రారంభించనున్నట్లు ఆర్అండ్‌బీ ఏఈ భీంసింగ్ తెలిపారు. స్థానిక శాసన సభ్యురాలు అజ్మీరా రేఖానాయక్ ఈ క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

సర్వర్ డౌన్‌తో ఆగిన పింఛన్ల పంపిణీ



ఎంపీపీతో గోడు వెళ్లబోసుకుంటున్న లబ్ధిదారులు

ఖానాపూర్: డిసెంబర్ నెల గడిచిపోయినప్పటికి తమకు ఇంతవరకు ఆసరా పింఛన్ డబ్బులు అందలేదని పలువురు ఆసరా లబ్ధిదారులు ఎంపీపీకి విన్నవించారు. సోమవారం వారంతా ఖానాపూర్ ఎంపీపీ కార్యాలయానికి వచ్చి పింఛన్ డబ్బుల గురించి ఎంపీపీ ఆకుల శోభారాణికి తమ గోడువెళ్లబోసుకున్నారు. ఖానాపూర్ పోస్ట్‌మాస్టర్‌ను పిలిపించి పింఛన్ల పంపిణిలో ఎందుకు జాప్యం జరుతోందని ఎంపీపీ ప్రశ్నించారు. నాలుగు వేల మందికి పింఛన్లు ఇవ్వాల్సి ఉందని, బ్యాంకులో డబ్బులు లేక కొంత ఆలస్యం అవుతుంటే, రెండు రోజులుగా సర్వర్ డౌన్ కావడంతో బట్వాడా నిలిచిపోయిందని పోస్ట్ మాస్టర్ వివరణ ఇచ్చారు. మంగళవారం సర్వర్ బాగవుతుందని, అప్పుడు పింఛన్లు ఇస్తామని తెలిపారు. ఖానాపూర్‌లో లబ్ధిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున పల్లెల్లోని బయో మిషన్లను తెప్పించి ఎంపీపీ కార్యాలయంలో అదనపు కౌంటర్లు తెరిచి అందరికీ పింఛన్లు ఇవ్వాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి ఆకుల శ్రీనివాస్, ఎంపీడీవో విలాస్‌గౌడ్, ఈవోపీఆర్డీ చిక్యాల రత్నాకర్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి



మర్రిచరణ్ మృతదేహం

సారంగాపూర్: మండలంలోని వంజర్ గ్రామానికి చెందిన మర్రి చరణ్ (15) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మోటర్ సైకిల్‌పై మర్రి చరణ్, అతడి సోదరులు లక్ష్మణ్, చందు కలిసి ఆదివారం చికెన్ తేవడానికి బీరవెల్లి గ్రామానికి వెళ్లారు. చికెన్ తీసుకొని వంజర్ గ్రామానికి తిరిగి వెళ్తుండగా వ్యవసాయ పనులు ముగించుకొని ఎడ్లను తీసుకొని బీరవెల్లి గ్రామానికి వెళ్తున్న మస్కూరి భోజన్నను ఢీకొట్టారు. ఈ ఘటనలో మర్రి చరణ్, లక్ష్మణ్, చందు, భోజన్నకు గాయాలయ్యాయి. చికిత్స కోసం వీరిని హుటాహుటిన నిర్మల్ ఏరియా దవాఖానకు తరలించారు. చరణ్ పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్‌కు తరలిస్తుడంగా మార్గమధ్యలో పెర్కిట్ వద్ద మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

ఖానాపూర్‌లో ఘనంగా మహర్ రెజిమెంట్ దినోత్సవం



ఖానాపూర్‌లో మాట్లాడుతున్న సర్పంచి సత్యనారాయణ

ఖానాపూర్: స్థానిక ఆర్అండ్‌బీ విశ్రాంతి గృహంలో సోమవారం మహర్ రెజిమెంట్ దినోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచి నేరెళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ మహారాష్ట్రలోని పూనే జిల్లా భీమకోరేగాంలో 500 మంది మహర్ సైన్యం, పేష్వా బ్రాహ్మణుల ఆధిపత్యంపై జనవరి 1, 1818లో మహర్‌లు పోరాటం చేసి వారిని ఓడించి వారి రాజ్యాన్ని ఆక్రమించుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇది జరిగి నేటికి 200 సంవత్సరాలైందదన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలోఏఎంసీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్, నాయకులు కొండాడి గంగారావ్, తాళ్లపెల్లి రాజగంగన్న, దాసరి నర్సయ్య, జన్నారపు శంకర్, దాసరి రాజేశ్వర్, గొర్రె గంగాధర్, మద్దెల ముత్యం, నేత శ్యాం, దాసరి రాజన్న, మగ్గిడి సురేశ్, మ్యాదరి రాజేశ్వర్, అనంతుల తిరుపతి, అంబేద్కర్, దిలీప్, నల్ల రంజిత్, సూదం చంద్రహాస్, జి. లింగేశ్, ఇందూరు నేత, జన్నారపు రమేశ్, ద్వావత్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాని పూలమాల వేస్తున్న నాయకులు

బీఎస్పీ ఆధ్వర్యంలో విజయోత్సవాలు

నిర్మల్ టౌన్: బహుజన సమాజ్‌వాద్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ ట్యాంక్ బండ్ వద్ద కోరేగావ్ విజయోత్సవ దినాన్ని సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవొళ్ల గంగాధర్ మాట్లాడుతూ కోరేగావ్ గ్రామంలో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదురించిన దళితుల ఐక్య ఉద్యమానికి నిదర్శనంగా ఈ వియోజత్సవాన్ని జరిపినట్లు వివరించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు బోర ముత్యం, బాబురావు, రాజేశ్వర్, అశోక్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

'108'లో ప్రసవం



శిశువుతో ఈఎన్‌టీ నగేశ్

ఖానాపూర్: ఖానాపూర్ మండలం బావాపూర్ (ఆర్) గ్రామానికి చెందిన పటేల్ లక్ష్మి పురిటి నొప్పులతో బాధపడుతుండగా సోమవారం 108 అంబులెన్స్‌లో ప్రసవం కోసం ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్నారు. లక్ష్మి ప్రసవేదన భరించలేక పోవడంతో మార్గ మధ్యలోనే అంబులెన్స్‌ను ఆపి ఈఎన్‌టీ నగేశ్ ఆమెకు సుఖ ప్రసవం చేశారు. లక్ష్మి పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చారు. తల్లీ కూతురు క్షేమంగా ఉన్నారు. పైలట్ వసంత్ నాయక్ ఉన్నారు. లక్ష్మిని ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వారికి సిబ్బంది షఫీనా సుల్తానా, విజయలక్ష్మి చికిత్స చేశారు. 108 సిబ్బందికి లక్ష్మి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సాకెరలో విద్యుదాఘాతంతో పత్తి దగ్ధం

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : మండలంలోని సాకెర(ఎం)లో సోమవారం ఉదయం విత్యుదాఘాతంతో పత్తి దగ్ధమైంది. యజమాని లాల్‌సింగ్ కథనం ప్రకారం...సాకెరలోని ఆయన ఇంట్లో ఏరిన పత్తిని ఉంచి చేను పనుల్లో నిమగ్నమయ్యారు. ఇంటి నుంచి పొగలు వస్తుండడం గమనించిన స్థానికులు లాల్‌సింగ్‌కు సమాచారం అందించారు. వెంటనే కుటుంబీకులు వచ్చి చూసేసరికి మంటలు పెరిగాయి. ఉట్నూర్ ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగానే ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. పత్తిలోని కొంత భాగమే కాలిపోయిందని తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నిర్మల్ కల్చరల్ : ఎంఐఎం పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేసేందుకు అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు పార్టీ ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్, షాకీర్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆయా వార్డులో సోమవారం ఎంఐఎం ఆధ్వర్యంలో పార్టీ ప్రచారాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. పార్టీ ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాలను సందర్శించామన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు అజింబిన్‌యాహియా, రఫీ హైమద్ ఖురేషీ, మజర్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

'కరెంటు' సంబురం

- అన్నదాతకు నూతన సంవత్సర కానుక
- 24 గంటల విద్యుత్ సరఫరా
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు
- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఆదిలాబాద్ / నమస్తే తెలంగాణ ప్రతినిధి :

ఆదిలాబాద్ జిల్లాలో రైతులు యాసంగిలో శనగ, గోధుమ, వేరుశనగ, జొన్న లాంటి పంటలను సాగు చేస్తారు. వానాకాలం వేసిన పత్తితో పాటు యాసంగి పంటలను కరెంటు మోటార్లు, బోర్ల ద్వారా నీటిని అందిస్తారు. జిల్లా వ్యాప్తంగా 19,910 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా వీటికి రోజుకు ఒక మిలియన్ యూనిట్ విద్యుత్ వినియోగమవుతుంది. ఇంతకాలం వ్యవసాయ రంగానికి తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా కాగా.. ప్రభుత్వం జనవరి 1 నుంచి కొత్త సంవత్సరం కానుకగా రైతులకు 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తోంది. సాగుకు నిరంతరం 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయడానికి అధికారులు పక్కా ప్రణాళికలు తయారుచేసి విజయవంతంగా అమలుచేశారు. జిల్లాలోని భీంపూర్, నిపాని, బజార్‌హత్నూర్ మండలం దేగామ 33/11 కేవీ, ఉట్నూర్‌లో 220/132 కేవీ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న నేపథ్యంలో రైతులకు ఆటోమెటిక్ స్టార్టర్ల అవసరం ఉండదు. ఆ స్టార్టర్లను తీసివేయాలంటూ విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికే రైతులకు అవగాహన కల్పించారు. నిరంతరం కరెంటు సరఫరా అవుతుండడంతో రైతులు తమకు అవసరమైన సమయంలో పంటలకు నీరు అందించుకునే అవకాశం ఉంటుందని, దీంతో రైతులు స్వయంగా తమ పొలాల్లోని ఆటోమెటిక్ స్టార్టర్లను తీసివేశారని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రైతులు మంచి కెపాసిటర్లు పెట్టుకోవాలని, వీటితో వోల్టేజీ సమస్యను నివారించవచ్చని అధికారులు అంటున్నారు. ఈ సందర్భంగా రైతులు, టీఆర్‌ఎస్ నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.







బేలలో సీఎం చిత్రటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు



ఆదిలాబాద్‌లో సీఎం చిత్రటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

గుండె ధైర్యంతో వ్యవసాయం చేసుకుంటాం..



అందరికి అన్నంపెట్టే రైతన్న ఇక గుండెధైర్యంతో వ్యవసాయం చేసుకోవచ్చు. గతంలో సరిగ్గా కరెంటు ఉండదనే భయంతో రైతులు యాసంగి సాగు చేయడానికి భయపడేవారు. 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాతో ఇక రైతు కుటుంబాలు ధైర్యంగా సాగుచేసుకుంటూ ఆర్థిక పరిపుష్టి దిశగా వెళ్లవచ్చు.సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

-దావులె బాలాజీ, రైతు, నాగాపూర్, ఉట్నూర్

రైతు కుటుంబాలకు ఇది దీపావళి..



కొత్త సంవత్సర శుభవేళలో సీఎం కేసీఆర్ రైతు కుటుంబాల్లో వెలుగులు నింపారు. దీంతో అన్నదాతకు ఇది దివ్య దీపావళి పండుగ అయ్యింది. దేశంలోనే రైతులోకానికి అమూల్య వరం ఇచ్చి మాట నిలబెట్టుకున్న సర్కారుకు, సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

-రుద్రగంగయ్య, రైతు అర్లి(టి), భీంపూర్ మండలం

కరెంట్ ఎప్పుడొస్తుందో తెలిసేది కాదు..



గతంలో పంటలు వేసుకోవాలంటే భయపడేవాళ్లం. కరెంటు ఎప్పుడు ఉంటుందో.. ఎప్పుడు ఉండదో తెలియని పరిస్థితి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం రైతుల కోసం పలు పథకాలను అమలు చేస్తోంది. దీంతో మాకు పంటల సాగులో సమస్యలు దూరమయ్యాయి. నిన్న, మొన్నటి వరకు తొమ్మిది గంటల కరెంటుతో పంటలను బాగా పండించాం.

- తిరుపతిరెడ్డి, రైతు, సుంకిడి, తలమడుగు

రెండు పంటలు సాగుచేయవచ్చు..



ప్రభుత్వం 24 గంటలు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంతో రెండు పంటలు సాగుచేసుకునే అవకాశం లభించింది. గతంలో విద్యుత్ కొరతతో పాటు లోవోల్టేజీ సమస్య తీవ్రంగా ఉండేది. ఇప్పుడు మాకు ఆ సమస్య లేకుండా పోయింది.

- మల్లేశ్, సుంకిడి, తలమడుగు

ఉచిత విద్యుత్ ఒక వరం..



వ్యవసాయ రంగానికి ఇది కొత్త శకంగా భావించవచ్చు. రైతులకు ఇది ఒక అమూల్య వరం. సాగునీటి వనరులు, కరెంటును పొదుపుగా వాడుకోవాల్సిన బాధ్యత ఇక రైతులది. మాకు ఉన్న నాలుగు ఎకరాల భూమిలో ఇక రెండు పంటలూ నిశ్చింతగా తీసుకోవచ్చన్న ఆత్మవిశ్వాసం పెరిగింది. అన్నదాతకు ఆత్మబాంధవుడై పోయిన సీఎం కేసీఆర్‌కు శతకోటి కృతజ్ఞతలు.

-గంధం రమణ, రైతు పొన్నారి -తాంసి మండలం

చేలు ఇక సస్యశ్యామలం..



ఒకప్పుడు రైతు పరిస్థితి వర్ణణాతీతం. అన్నదాత సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కొత్త సంవత్సర కానుకగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటు కానుక ఇవ్వడం అద్భుతం. ఎప్పటికీ రైతులు సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటారు. ఇప్పుడిక కరెంటు లో వోల్టేజీ సమస్య ఉండదు. ఉచిత విద్యుత్‌తో చేలన్నీ సస్యశ్యామలం కానున్నాయి.

-పవార్ ఉదాసింగ్, రైతు, గొట్టిగ్రామం, ఉట్నూర్

సందడిగా కొత్త సంవత్సర వేడుకలు




ఎంపీ, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బోథ్ నాయకులు

ఇచ్చోడ : నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటగానే ఒకరి కొకరు శుభాకాంక్షలను తెలుపుకొన్నారు. కొన్ని గ్రామాల్లో డీజే ఏర్పాటు చేసి అర్ధరాత్రి వరకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కేక్‌లను కట్ చేసి పంచి పెట్టారు. పన్నెండు గంటల వరకు విందులు వినోదాలల్లో మునిగి తేలారు.

సమస్యలపై దృష్టి సారించాలి

నియోజక వర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టి, వాటి పరిష్కారానికి తన దృష్టికి తీసుకురావాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ స్థానిక టీఆర్‌ఎస్ నాయకులకు సూచించారు. నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఆదిలాబాద్‌లోని ఎంపీ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలను తెలియజేశారు. ఎంపీ చేత నూతన సంవత్సరం కేక్‌ను కట్ చేయించారు. కార్యక్రమంలో ఆడే శీలా, జీవీ రమణ, గాడ్గె సుభాష్ ఉన్నారు.

ఆంగ్ల సంవత్సర సంబురాలు

బజార్‌హత్నూర్ : 2017 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ ఆత్మీయ అనుభూతులు పంచుతూ 2018 సంవత్సరానికి మండల ప్రజలు స్వాగతం పలికారు. ఆదివారం రాత్రి 12 గంటల సమయంలో యువతి, యువకులు నూతన ఉత్తేజంతో పటాకులు కాల్చి డీజే పాటలపై నృత్యాలు చేసి కేక్‌కట్ చేసి ఒకరినొకరు పంచి పెట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. సోమవారం ఉదయం మండలకేంద్రంలోని ఎస్‌వీ ఇంగ్లిష్ మీడియం పాఠశాల, ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రల రాజు, హాస్టల్ వార్డెన్ మాడావి కృష్ణారావు కేక్ కట్‌చేసి విద్యార్థులకు తినిపించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనిల్, శశికాంత్, శ్యామల, కరుణశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు

బోథ్, నమస్తే తెలంగాణ : బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు సోమవారం టీఆర్‌ఎస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదిలాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. 2018 సంవత్సరంలో బోథ్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ఆకాక్షించారు. రుక్మణ్‌సింగ్, వీడీసీ చైర్మన్ వై లింగారెడ్డి, సోలంకి సత్యనారాయణ, సుభాష్, ఆర్ దేవన్న, మేర్గు గోపి ఉన్నారు.

ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గొడం నగేశ్‌కు సోమవారం బోథ్ మండల టీఆర్‌ఎస్ నాయకులు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదిలాబాద్‌లోని ఎంపీ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాలు అందించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు జీ రాజేశ్వర్‌రెడ్డి, కే భోజా రాం, ఆసాల సదాశివ్, సంగెం శంకర్ తదితరులు ఉన్నారు.

గుడిహత్నూర్ నాయకుల ఆధ్వర్యంలో

గుడిహత్నూర్ : దేశంలోనే వ్యవసాయానికి 24 గంటలు సరఫరా చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రం సాధించుకుందని ఎంపీ గోడం నగేశ్ అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని సోమవారం ఆయనను ఇచ్చోడ ఏఎంసీ చైర్మన్ ఆడె శీల, టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు జీవీ రమణ, కుంట నారాయణ, రాజు, తదితరులు ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.




శుభాకాంక్షలు తెలుపుతున్న గుడిహత్నూర్ నాయకులు, ఎంపీతో కేక్‌కట్ చేయిస్తున్న ఇచ్చోడ నాయకులు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ నగేశ్

ఇచ్చోడ : ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. టీ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను సోమవారం ఆదిలాబాద్‌లోని ఎంపీ నివాసంలో ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధనలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని, సకల జనుల సమ్మెను విజయవంతం చేయడంలో ఉపాధ్యాయులందరూ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. టీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాల వారికి సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీ యూటీఎఫ్ అధ్యక్షుడు ప్రఫూల్ చందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, ఉపాధ్యాయులు, స్థానిక టీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

భీంపూర్ : పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను సోమవారం ఎంపీ నగేశ్, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆవిష్కరించారు. కొత్త ఏడాది అందరికీ శుభాలు కలగాలని ఎంపీ, ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సమ సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషించే ఉపాధ్యాయులకు గౌరవ మర్యాదలు ఉంటాయని ఎంపీ గుర్తుచేశారు. పూర్వాశ్రమంలో ఉపాధ్యాయులు అయిన ఎంపీ, ఎమ్మెల్యేలు వారి మధురానుభూతులను పీఆర్‌టీయూ ప్రతినిధులతో నెమరవేసుకున్నారు. పీఆర్‌టీయూ సంఘం భీంపూర్ మండలశాఖ అధ్యక్షుడు పడకంటి అజయ్‌కుమార్, ప్రతినిధులు ఎన్.శ్రీనివాస్, ప్రభాకర్, కె.స్వామి, పుండలిక్ తదితరులు ఉన్నారు.

భీంపూర్ పాఠశాలకు పదివేల విరాళం

భీంపూర్ : చదువులు, ఆటపాటలలో రాణిస్తూ హరిత పాఠశాలగా ఉన్న భీంపూర్ యూపీఎస్‌కు సోమవారం రూ. 10000 విలువగల ఆటవస్తువులను విరాళంగా హైదరాబాద్ చెందిన రమేశ్, విజయలక్ష్మి దంపతులు అందజేశారు. పాఠశాల ప్రగతికి చేయూతనిచ్చి విరాళం అందించిన దంపతులను హెచ్‌ఎం రామకృష్ణా గౌడ్, సర్పంచి మాణిక్‌రావ్, ఉపాధ్యాయులు శిల్ప, పులకిత, అమరవాణి, శివారెడ్డి, లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

బోథ్, నమస్తే తెలంగాణ : మండలంలోని సొనాల గ్రామంలో సోమవారం ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావ్ చిత్ర పటానికి రైతులు పాలాభిషేకం చేశారు. వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్తు అందిస్తున్నందుకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో టీఆర్‌వీకేఎస్ ఆదిలాబాద్ రీజినల్ ట్రెజరర్ పిల్లి రామకృష్ణ, టీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఎస్ రుక్మణ్‌సింగ్, లైన్ ఇన్స్‌పెక్టర్ మంగులాల్, నాయకులు రామాయి సదానందం, ఎల్ పోశెట్టి, రైతులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్‌లో...

గుడిహత్నూర్ : వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్తు సరఫరా చేస్తున్న సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి జడ్పీటీసీ కేశవ్ గిత్తె, పార్టీ మండల అధ్యక్షుడు కరాడ్ బ్రహ్మానంద్, నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ సాగుకు 24 గంటల విద్యుత్తు అందించడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, సర్పంచి జలంధర్, వైజునాథ్, ఆడె సునిల్, సుశీల్, శంభుసాటే, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం



బాధితులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

నేరడిగొండ : అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబాలను తప్పకుండా ఆదుకునేలా చూస్తామని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ బరోసా ఇచ్చారు. సోమవారం మండలంలోని వడూర్ గ్రామంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లతో పాటు సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారికి ప్రభుత్వం తప్పకుండా అండగా ఉంటుందని బరోసా కల్పించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. రెవెన్యూశాఖ ద్వారా నలుగురు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 3200 అందించడంతో పాటు బియ్యం, సరుకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున డబుల్‌బెడ్‌రూం అందించేలా చూస్తామన్నారు. అనంతరం గ్రామ ఉపసర్పంచి పొన్న గంగారెడ్డి ఇచ్చిన తేనీటి విందుకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ దావుల భోజన్న, సీనియర్ నాయకులు తిత్రే నారాయణసింగ్, గడ్డం భీంరెడ్డి, రాథోడ్ సజన్, గాదె రవి, పరశురాం, గ్రామ టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పనితీరును ప్రజలు విశ్వసిస్తున్నారు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

మూడున్నర సంవత్సరాలకు పైగా కొనసాగుతున్న తెలంగాణ ప్రభుత్వ పాలన పనితీరును ప్రజలు విశ్వసిస్తున్నారని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అన్నారు. సోమవారం మండలంలోని కుమారి గ్రామ పంచాయతీ పరిధిలోని కుప్టి గ్రామానికి చెందిన నాయకుడు కొయ్యాడి గంగయ్య ఇచ్చిన తేనీటి విందుకు హాజరై మాట్లాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని చేసి చూపించిందన్నారు. అనంతరం గ్రామ నాయకులు ఎమ్మెల్యేను శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం భీంరెడ్డి, సర్పంచి మందుల రమేశ్, తిత్రే నారాయణసింగ్, సజన్, దావుల భోజన్న, కిరణ్‌కుమార్‌రెడ్డి, వెంకటరమణ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహ ఆవిష్కరణ

నేరడిగొండ : గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నేరడిగొండలో సోమవారం మహాత్మాగాంధీ నూతన విగ్రహాన్ని కమిటీ అధ్యక్షుడు ఏలేటి రవీందర్‌రెడ్డి ఆవిష్కరించారు. నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి ఆడె విజయలక్ష్మి, ఎంపీటీసీ ఆడెపు పద్మ, గౌరవాధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పీవీ రమణ, కార్యదర్శి ఆడె వసంత్, కోశాధికారి పట్టెపు సురేశ్, సంయుక్త కార్యదర్శి మండాజి శ్రీనివాస్, పిట్ల ఆనంద్, సలహాదారులు చాతాల భోజన్న, చిన్న లస్మన్న, రాజనర్సయ్యలతో పాటు పలువురు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్

ntnews.com ntadilabad.com

జై ఆదివాసీ యువశక్తి జిల్లా కమిటీ ఎన్నిక

ఇంద్రవెల్లి : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జై ఆదివాసీ యువశక్తి జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు జై ఆదివాసీ యువశక్తి (జేఏవైఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెస్రం ఆనంద్‌రావ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జై ఆదివాసీ యువశక్తి జిల్లా నూతన కమిటీ జిల్లా అధ్యక్షుడిగా కోట్నాక్ బారిక్‌రావ్, జిల్లా ప్రధానకార్యదర్శిగా జుగ్నాక్ హనుమంత్‌రావ్‌ను ఎన్నుకుట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బారిక్‌రావ్ మాట్లాడుతూ. ఆదివాసీ గిరిజనుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామన్నారు. ఆదివాసీ గిరిజనులకు అండగా ఉంటూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు కృషిచేయాలని అంబేద్కర్ సంఘం నాయకులు, ఉపాధ్యాయుడు బండి విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం అంబేద్కర్‌చౌక్‌కు మహార్ నాయకుల బైక్ ర్యాలీకి స్వాగతం ఫలికారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. అంబేద్కర్ కృషి ఫలితమే నేటి హక్కులన్నారు. అనంతరం మహార్ నాయకుడు ప్రజ్ఞశీల్ మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితం పాశ్వాలను ప్రారద్రోలేందుకు మహార్ వీరులు 500 మంది పోరాడి విజయం సాధించినందున విజయోత్సవ ర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు రోషన్, దీపక్, మధన్, జైశీలన్, అశ్విన్, రవి పాల్గొన్నారు.

కేసీఆర్ రైతుల పక్షపాతి



కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని ఉట్నూర్ జడ్పీటీసీ వాగ్మారే జగ్జీవన్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని నాగాపూర్ గ్రామంలో రైతులతో కలిసి 24 గంటల నిరంతర విద్యుత్తు అందిస్తున్నందుకు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాలు మొదటి నుంచి కేసీఆర్‌కు తెలుసన్నారు. రైతులకు అనేక పథకాలు అందిస్తున్నారన్నారు. గతంలో రైతులు ఎరువుల కోసం కూడా లాఠీ దెబ్బలు తినాల్సి వచ్చేదని కానీ ఇప్పుడు ఎరువులు, విత్తనాల కోసం అనేక సంస్కరణలు చేశారన్నారు. రైతుల ఖాతాలో ఎరువులు కోసం డబ్బులు అందజేత, భూ రికార్డుల ప్రక్షాళన చేస్తున్నారన్నారు. దీంతో నిజమైన రైతులకు లబ్ధిచేకూరుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి హరినాయక్, ఎంపీటీసీ కందుకూరి రమేశ్, రైతులు రాంచందర్, పోతన్న, ఈశ్వర్, మారుతి ఉన్నారు.

సమస్యల వలయంలో గుండాల ఎస్సీగూడ

- ❍ కనీస వసతులు కరువు
- ❍ పట్టించుకోని అధికారులు

నార్నూర్ : నార్నూర్ మండలం మాహగావ్ గ్రామపంచాయతీ పరిధిలోని గుండాల ఎస్సీగూడ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నది. కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర అవస్తలు పడుతున్నారు. ఈ గూడలో దళితులు మాత్రమే నివాసముంటారు. 110 కుటుంబాలు ఉంటాయి. సుమారు 5వందల జనాభా ఉంది. స్వాత్యంత్ర్యం వచ్చి 70 ఏళ్లు కావస్తున్న ఇక్కడ సమస్యలు మాత్రం అలాగే దర్శనిస్తున్నాయి. ఎన్నో ప్రభుత్వాలు అది చేస్తాం.. ఇదీ చేస్తామంటూ ఓట్ల కోసమే వస్తారని, గెలిచిన తర్వాత హామీలకు పరిమిత మవుతారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కనీస సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అంతర్గతరోడ్లు, డ్రైనేజీలు లేక మురుగు రోడ్లపై పారుతుండడంతో అవస్తలు పడుతున్నమని, మురుగుతో దోమలు వృద్ధి చెంది అనారోగ్యం బారిన పడుతున్నామని వాపోతున్నారు. రాత్రివేళ చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు. తాగునీటి ట్యాంకుల వద్ద నిర్వహణ అస్తవ్యస్తంగా తయరైనా పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడంలేదని, సమస్యలు పరిష్కరించాలని వారి దృష్టికి తీసుకెళ్తే నిధుల సాకు చూపిస్తున్నట్లు ఆరోపించారు. గతపాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించిన పాపన పోలేదు. టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు వెచ్చిస్తుండడంతో తమ గ్రామ సమస్యలు దూరమవుతాయని కోటి ఆశలతో ఎదురుస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలను అన్వేశించాలని కోరుతున్నారు.



గ్రామంలో అంతర్గత రోడ్లు



అధ్వానంగా మురుగు కాల్వల స్థితి



తాగునీటి ట్యాంకు వద్ద అపరిశుభ్రత

ముమ్మరంగా జాతర ఏర్పాట్లు

ఇంద్రవెల్లి : మెస్రం వంశీయుల ఆధ్వరంలో ఈ నెల 16న మహా పూజలతో ప్రారంభంకానున్న నాగోబా జాతర ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నాగోబా ఆలయంతో పాటు గోవాడ్ పరిసరాలు, మర్రిచెట్ల వద్ద భూమిని ట్రాక్టర్‌తో చదును చేస్తున్నారు. కెస్లాపూర్ గ్రామం నుంచి నాగోబా ఆలయం వరకు డబుల్ బీటీ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆలయ ఆవరణలో దర్బార్‌హాల్ నిర్మాణం పిల్లర్ల స్థాయికి చేరుకుంది. మెస్రం వంశీయులు మూడు రోజులపాటు బసచేసే మర్రిచెట్ల ప్రాంతంలో పేరుకు పోయిన చెత్తతోపాటు పిచ్చిమొక్కలను తొలగిస్తున్నారు. నాగోబా జాతర నిర్వహణ పనులతోపాటు అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.



బీటీ రోడ్డు వేస్తున్న దృశ్యం

అయ్యప్ప ఆలయ రెండో వార్షికోత్సవం



గోమాత పూజ చేస్తున్న భక్తులు

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : పట్టణంలోని అయ్యప్ప ఆలయం రెండో వార్షికోత్స వేడుకలను అయ్యప్ప సేవా సమితి, ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారులు దీపక్ దూబే శర్మ, రజనీస్ శర్మ ఉదయం 7గంటల నుంచే గోమాత, గణపతి , సుబ్రమణ్యస్వామి పూజలు, మూల విగ్రహాల అభిషేకం, హోమం చేశారు. సాయంత్రం మహాపడిపూజకు మంచిర్యాల జిల్లా గూడెం ఆలయ పూజారి చక్రవర్తులు పురుషోత్తమచార్యులు పాల్గొని నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు, దంపతులు, భక్తులు పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించారు. కేరళ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన విగ్రహాలతో ఆలయాన్ని నిర్మించామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆడే ధన్‌లాల్, రాథోడ్ భీంరావు, కృష్ణస్వామి, మొర శ్రీనివాస్, అంజయ్య, రవించందర్‌గౌడ్, తిరుపతిరెడ్డి, నందిరెడ్డి, రాజ్‌కుమార్, పవార్ అశోక్, శ్రీనివాస్‌రావు, చంద్రశేఖర్, ఇందూరి రమేశ్, కల్లెం సంతోష్‌రెడ్డి, యాదగిరి గౌడ్, దీపక్ దూబే శర్మన్, నాగభూషమం, రాథోడ్ ప్రకాశ్, గంధం ప్రభాకర్, గేడం మారుతి, రవి, దత్త, రమణ, తులసీ, రవీందర్, శ్రీనివాస్, రెడ్డి శ్రీధర్, ఏవీ చారి, రాందాస్ ఉన్నారు.

‘కొత్త’గా సంవత్సర వేడుకలు

భక్తులతో ఆలయాలు కిటకిట

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : 2017 సంవత్సరానికి ముగింపు పలికి.. కొత్త సంవత్సరానికి ఉట్నూర్ డివిజన్ ప్రజలు, యువత, విద్యార్థులు ఘనంగా స్వాగతం ఫలికారు. ఈ సందర్భంగా యువత కేక్‌లు కట్‌చేసి కొత్త సంవత్సర వేడకులు నిర్వహించారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని వివిధ పాఠశాలలో, కళాశాలలో విద్యార్థులు వసతి గృహాల వద్ద లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసుకొని నూతన పాటలపై నృత్యాలు చేస్తూ సంతోషంగా గడిపారు. వేడుకలు విద్యార్థులు, యవకులు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో కేక్‌లు కట్ చేయడంతో పట్టణంలోని స్వీట్ హౌజ్‌ల వద్ద కేక్‌ల కోసం యువత వేచి ఉండడంతో సందడి కనిపించింది. ఉట్నూర్‌లో 144 సెక్షన్ కొనసాగుతున్నందున డీఎస్పీ వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్లతో పాటు వివిధ ప్రాంతాల్లో, కళాశాలల వద్ద, వసతి గృహాల వద్ద గట్టి బందోబస్తూ నిర్వహించారు. రాత్రి 12 గంటల తర్వాత యువతను రోడ్డుపై తిరగకుండా చూశారు. యువతుల వసతిగృహాల వద్ద షీటీం, పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి శాంతియుతంగా కార్యక్రమాలను నిర్వహించారు. కొత్త సంవత్సరం మొదటి రోజైన సోమవారం భక్తులు పెద్దఎత్తున ఆలయాలకు చేరడంతో ఆలయాలు కిటకిటలాడాయి. కొత్త సంవత్సరం పూర్తిగా కలిసిరావాలని, ప్రజలు ప్రశాంతంగా ఉండాలని భక్తులు కోరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త సంవత్సరానికి స్వాగతం ఫలుకుతూ మహిళలు, యువతులు ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. ప్రజలందరూ పాత సంవత్సరానికి ముగింపు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.



నృత్యాలు చేస్తున్న యువకులు

ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

2018 కొత్త సంవత్సరం ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని మాజీ మంత్రి కుమారుడు, భీంరావు వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ కోట్నాక్ రమేశ్ అన్నారు. సోమవారం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ప్రజలు ఘర్షణ పడడం ద్వారా నష్టం చేకూరుతుందన్నారు. జంగుబాయి దేవత అశీర్వాదాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. నాయకులు కౌసర్, ఆసీఫ్, లక్ష్మణ్ మహరాజ్, సంతోష్, జీవన్, తొడసం శ్రీకాంత్, చింటు, మహేశ్ పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆంగ్ల సంవత్సరం వేడుకలు

ఇంద్రవెల్లి : మండలకేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో నూతన ఆంగ్ల సంవత్సరం వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం ఆర్ధరాత్రి వరకు మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో యువకులు ప్రత్యేకంగా తయారు చేసిన కేక్‌లను కట్‌చేసి సంబురాలను జరుపుకున్నారు. పలువురు యువకులు తమ వీధుల్లో నృత్యాలు చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి



చాత్తాద శ్రీవైష్ణవ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్: 2018 నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో ఉండాలని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. సోమవారం ఆమె తన నివాస గృహంలో 2018కి సంబంధించిన చాతాద శ్రీవైష్ణవ క్యాలెండర్లను ఆవిష్కరించారు. తిథి నక్షత్రాలతో ముద్రించిన క్యాలెండర్లను చూసి రేఖానాయక్ శ్రీవైష్ణవులను అభినందించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో చాత్తాద శ్రీవైష్ణవ సంఘం గౌరవ అధ్యక్షుడు నల్లురి రాజేందర్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తూఫ్రాన్ శ్రీనివాస్, డి. మనోహర్, ఉపాధ్యక్షుడు మంత్ర రాజ్యం దేవేందర్, కోశాధికారి చింతామణి శ్రీనివాసకృష్ణ స్వామి, సహకార్యదర్శి కృష్ణ చైతన్య, న్యాయ సలహాదారులు మంత్ర రాజం సురేశ్, సీనియర్ నాయకులు ఎస్. వెంకట నర్సయ్య, ఆర్తి నరసింహస్వామిలతో పాటుగా శ్రీధర్, ఫణీంద్ర, ప్రశాంత్, జువ్వి దేవేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ విభాగ్ స్థాయి ఖేల్ ఖుద్‌కు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

తానూర్ : ఇటీవల భైంసా పట్టణంలోని కిసాన్‌గల్లీ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన సంకుల స్థాయి ఖేల్ ఖుద్ పోటీల్లో మండలంలోని భోసి శిశు మందిర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఆదిలాబాద్ విభాగ్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 100 మీటర్ల పరుగు పందెంలో పృథ్వీరాజ్, 200 మీటర్ల పరుగు పందెంలో రితీశ్, లాంగ్ జంప్‌లో వైష్ణవి, హై జంప్‌లో వైష్ణవి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు దత్తాత్రి, ఉపాధ్యాయులు చంద్రకాంత్, నారాయణ, లక్ష్మీకాంత్, లక్ష్మణ్, గీత, వనజ, స్రవంతి, శారద, రాణి, వైభవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

జడ్పీ చైర్మన్ శోభా సత్య నారాయణ్ గౌడ్

నిర్మల్‌టౌన్ : నూతన సంవత్సరంలో ఉమ్మడి జిల్లా అభివృద్ధికి అధికారులందరూ సమిష్టిగా కలిసి పనిచేయాలని జడ్పీ చైర్‌పర్సన్ శోభా సత్య నారాయణ గౌడ్ అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నిర్మల్ ఎంపీడీవోల సంఘం నాయకులు సోమవారం జడ్పీ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 2018లో అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో అధికారులు ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వానికి ప్రణాళికలను పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు గజ్జారాం, గంగాధర్, దేవేందర్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.



జడ్పీ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీడీవోలు

కన్నుల పండువగాఅయ్యప్ప పడిపూజ



పూజ చేస్తున్న ఎంపీ నగేష్

బోథ్, నమస్తే తెలంగాణ: మండలంలోని సొనాల గ్రామంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం సోమవారం కన్నుల పండువగా జరిగింది. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రామాలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీల సహకారంతో పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన 28 మంది అయ్యప్ప దీక్షా పరులతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పూజలో పాల్గొన్నారు. మొదట అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తిని పల్లకీలో ఊరేగించారు. రామాలయం నుంచి గ్రామంలోని వీధుల గుండా స్వామియే శరణం అయ్యప్ప అంటూ భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో శోభాయాత్రలో పాల్గొన్నారు. అనంతరం మహా పడిపూజ నిర్వహించారు. ప్రవీణ్ గురుస్వామి పూజా చేపట్టారు. అయ్యప్ప దీక్షా పరులతో సహపంక్తి భోజనాలు చేశారు.

పూజలు నిర్వహించిన ఎంపీ నగేశ్

పార్లమెంట్ సభ్యుడు గొడం నగేశ్ అయ్యప్ప పడి పూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేసి కొబ్బరి కాయలు కొట్టారు. వెంట ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఆడె సుశీల, టీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ రమణ, ఆలయ కమిటీ చైర్మన్ తుల నారాయణ, తదితరులు ఉన్నారు.

క్రీడాపోటీలను శాంతియుతంగా నిర్వహించాలి



నాగోబా యూత్ సభ్యులతో సమావైశమైన డీఎస్పీ వెంకటేశ్

ఇంద్రవెల్లి : నాగోబా జాతర సందర్భంగా నిర్వహించే క్రీడాపోటీలను శాంతియుతంగా జరుపుకుందామని ఉట్నూర్ డీఎస్పీ వెంకటేశ్ అన్నారు. మండలంలోని కెస్లాపూర్ నాగోబా ఆలయంలో సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయన నాగోబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగోబా ఆలయ ఆవరణలో నాగోబా యూత్ సభ్యులతోక్రీడా పోటీల నిర్వహణపై ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. క్రీడా దుస్తులతోపాటు సామగ్రిని పోలీస్‌శాఖ తరపున అందిస్తామన్నారు.

పోటీల్లో అన్ని వర్గాల యువకులు పాల్గొనే విధంగా కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సై అరికిల్ల గంగారాం, సర్పంచి మెస్రం నాగ్‌నాథ్, ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్‌రావ్, నాగోబా యూత్ అధ్యక్షుడు మెస్రం శేగ్‌నాథ్, సభ్యులు కోవ మనోజ్, మెస్రం జ్యోతి రాం, శేఖు, బారిక్‌రావ్ తది తరులు పాల్గొన్నారు.

ముస్తాబైన ఖాండేవ్ ఆలయం

నార్నూర్ : మండలకేంద్రంలోని ఖాండేవ్ మందిరానికి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ముస్తాబు చేస్తూ, జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. అర్ధరాత్రి తొడసం వంశీయులు ఖాండేవ్‌కు పవిత్రమైన గంగాజలంతో అభిషేకించి , ఆచారం ప్రకారం సాంస్కృతి, సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని తొడసం వంశీయుల ఆలయ పీఠాధిపతి ఖాముపటేల్ , సోనేరావ్, నాగోరావ్ తెలిపారు. మంగళవారం ఉదయం ఈ వంశం ఆడపడుచు ఇంటివద్ద తయారు చేసిన శుద్ధమైన నువ్వుల నూనె తాగనుందని తెలిపారు. నేటినుంచి జాతర అత్యంతవైభవంగా కొనసానున్నంద న్నారు. జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆసిఫాబాద్ కుమ్రం భీమ్ జిల్లాలోని కెరమెరి మండలంలోని పరందోళి శివురులో కొలువుదీరిన ఆదివాసీల ఆరాధ్యదైవమైన జంగుబాయిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు బయల్దేరుతున్న ఆదివాసీలు మండల కేంద్రంలోని ఖాండేవ్‌ను దర్శించుకొని వెళ్తున్నారు. అంతకుముందు ఆదివారం వివిధ గ్రామాలకు చెందిన తోడసం వంశీయులు కుటుంబ సమేతంగా మాన్కాపూర్ గ్రామానికి చెరుకోని గోవర్ధన్‌గుట్ట వద్ద బస చేశారు. సోమవారం మాసామాల్‌పేన్‌కు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.



ఖాండేవ్ ఆలయం

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత
SENIOR INTER

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data ($\bar{x}$) = $\frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data ($\bar{x}$) $=\frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data ($\bar{x}$) $=\frac{\Sigma f_i x_i}{N}$ where

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $=(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M)

$= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $=\frac{\Sigma|x_i-\bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $=\frac{\Sigma|x_i-M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $=\frac{\Sigma f_i|x_i-\bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $=\frac{\Sigma f_i|x_i-M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2}$ = N = Σf_i

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $=\frac{\Sigma f_i|x_i-\bar{x}|}{N}$

where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $=\frac{\Sigma f_i|x_i-M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i-\bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i-\bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean ($\bar{x}$) = $\frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean ($x_i - \bar{x}$) are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $=\frac{\Sigma|x_i-\bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 - 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is M. D $=\frac{\Sigma|x_i-M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N} = \frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i-\bar{x})^2}{n} = \frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8} = \frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\Rightarrow \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\Rightarrow \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20 - 30	30 - 40	40-50
Num— stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	di = $\frac{x_i-A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. $= \frac{1}{N}\sum_{i=1}^{5} f_i\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$

INTER SPECIAL
MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30 - 40	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i-65}{10}$	d_i^2	fidi	$f_i d_i^2$
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma f_i d_i^2}{N} - \left(\frac{\Sigma f_i d_i}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: N= Σf_i = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$f_i \times (x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma f_i(x_i-\bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0 - 10	10 - 20	20 - 30	30 - 40	40 - 50	50 - 60	60 - 70
Num- suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- compa ines	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.


గుహ నుం వస్తున్న ఆదివాసీలు


గుహలో గుమిగూడిన భక్తులు


తరలి వస్తున్న మహారాష్ట్ర భక్తులు




పల్లకితో నృత్యం చేస్తున్న మహిళలు


వేదికపై 8 గోత్రాల పూజారులు

అమ్మకు నీరాజనం

- జంగుబాయి దర్శనానికి అడవిబిడ్డలు
- రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల సంఖ్య
- సంస్కృతీ సంప్రదాయల మధ్య పూజలు
- ఆటపాటలతో సందడే సందడి

ఆదివాసీల ఆరాధ్య దైవం జంగుబాయికు గిరిజనం నీరాజనం పడుతున్నది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నలుమూలలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. ఆది, సోమవారాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి తమ ఇష్ట దైవానికి మొక్కులు తీర్చుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి ముస్తాబైన ఎడ్లబండ్లపై పిల్లాపాపలతో తరలిరావడం కనిపించింది. డోలు, తుడుం వాయిద్యాలు, సన్నాయి, కాలికోం సంగీతంతో అటవీ ప్రాంతం మారుమోగింది. ఎక్కడ చూసినా భక్తుల కోలాహలం నెలకొంది. పవిత్ర పుణ్యక్షేత్రంలోని టొప్లకస వద్ద స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో దేవుని ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడే తయారు చేసిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. భక్తుల సంఖ్య పెరగడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

-కెరమెరి


పూజారులకు మహిళల దండాలు


నినదిస్తున్న కాలికోం..


సామూహిక పూజలు చేస్తున్న దృశ్యం


కానుకలు వేస్తూ బయలుదేరిన భక్తురాలు






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?



ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ - $బి_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ - డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ - $బి_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్కూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)


1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోపాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు


1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లేమార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్విక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరుగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)



మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? వివైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్విక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఎపైన ఉడవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)

అర్హులందరికీ 'డబుల్'బెడ్‌రూం ఇండ్లు

అటవీ,పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖలమంత్రి జోగు రామన్న

జైనథ్: అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి ఇస్తామని రాష్ట్ర అటవీ పర్యావరణ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. సోమవారం మండలకేంద్రంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని జైనథ్‌కు 131, గిమ్మకు, గూడకు మొదటి దశలో ఇళ్లను మంజూరు చేశామన్నారు. జైనథ్, గిమ్మలో 90 శాతం పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. మండలంలో ఇళ్ల స్థలాలు ఒకే ప్రదేశంలో ఉన్న లబ్ధిదారులకు మోడల్ కాలనీలను నిర్మించి ఇస్తామన్నారు. నూతనంగా ఈ 1000 ఇళ్లను నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. కాలనీలో రోడ్లతో పాటు మురికి కాలువలు లైటింగ్ సిస్టం సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మంత్రి వెంట మాజీ మార్కెట్ చైర్మన్ తల్లెల చంద్రయ్య, రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు ఎస్.లింగారెడ్డి, టీఆర్ఎస్ అధ్యక్షుడు టి.వెంకట్‌రెడ్డి, సర్పంచి పోతారెడ్డి, ఉప సర్పంచి గణేశ్ యాదవ్, వైస్ చైర్మన్ ఎల్టి భూమారెడ్డి, లస్మన్న ఉన్నారు


జైనథ్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లును పరిశీలిస్తున్న మంత్రి జోగురామన్న

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

జైనథ్: మండలకేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి సోమవారం టీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తల్లెల చంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 23 లక్షల మోటర్ పంపుల ద్వారా 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తున్న సీఎం రైతుల పక్షపాతి అన అభివర్ణించారు. లింగారెడ్డి, గణేశ్ యాదవ్, లస్మన్న, యాదవ్ ,మోహన్ రైతులు పాల్గొన్నారు.

ఎదులాపురంలో..

ఎదులాపురం : రైతులకు నూతన సంవత్సర కానుకగా సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటలు నిరంతరంగా ఉచిత విద్యుత్ సరఫరా చేయడం ఒక వరమని మావల సర్పంచి ఉష్కం రఘుపతి, మండల అధ్యక్షుడు నల్ల రాజేశ్వర్ అన్నారు. సోమవారం మావల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సీఎంకేసీఆర్, రాష్ట్ర మంత్రి జోగురామన్న ఫ్లెక్సీలకు రైతులతోకలసి పాలాభిషేకం చేశారు. గతంలోని ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయితే తీవ్ర విద్యుత్తు ఇబ్బందులు ఉంటాయని. రాష్ట్రం అంధకారంగా మారుతుందని వ్యాఖ్యానించారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో రైతు సమస్వయ కమిటీ మండల కన్వీనర్ పందెన దశరథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఖయ్యూం, రైతు సంఘం నాయకుడు గణపత్‌రెడ్డి పాల్గొన్నారు.

బాల సదన్‌లో పండ్లు పంపిణీ

ఎదులాపురం : నూతన సంవత్సరం సందర్భంగా ఓం శివ మహేశ్వర మాలజంగం సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రం విద్యానగర్‌లోని బాలసదన్ శిశుగృహ పిల్లలకు పాల డబ్బాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కొదాది బాలలింగం మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను బాలసదన్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉందాన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి మాదం గంగాధర్, నాయకులు రామెల్లి గంగయ్య, శ్రీకాంత్, రజనీ కాంత్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

యఛాకులకు దుప్పట్లు పంపిణీ


వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సంఘం నాయకులు

ఎదులాపురం : జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో ఆవరణలో యాఛకులకుశ్రీ శివశక్తి హస్తకళ ఆర్ట్స్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పి.ప్రకాష్ మాట్లాడుతూ ఆదిలాబాద్‌లో చలి తీవ్రత రోజు రోజూకు పెరిగి పోతుండడంతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. సొసైటీ తరపున మరిన్న సేవ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతామని ఆయన వెల్లడించారు. నాయకులు మురళిధర్ చౌదరి, వేణుగోపాల్, రామకృష్ణ, బి.గణేశ్ వర్మ, సంతోష్ పాల్గొ

నిరంతర విద్యుత్తు ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదే

★ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రౌత్ మనోహర్ ★ సీఎం కేసీఆర్,మంత్రి జోగు రామన్న చిత్ర పటాలకు పాలాభిషేకం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రౌత్ మనోహర్


సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు, రైతులు

బేల : వ్యవసాయానికి 24 గంటలు నిరంతర విద్యుత్తు అందిస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రౌత్ మనోహర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమైక్య పాలనలో తీవ్రమైన విద్యుత్తు కొరతతో గంటల కొద్ది రైతులు, ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ఆ సమస్యలు దూరమయ్యాయ ని పేర్కొన్నారు. సేద్యానికి 24 గంటలె విద్యుత్తు సరఫరా చేయడం పై రైతుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. కొద్ది రోజుల్లోనే విద్యుత్తు రాష్ట్రంగా తెలంగాణ అవతరించబోతుందన్నారు. రైతులు స్వచ్ఛందంగా ఆటోస్టార్టర్లు తొలగించి సహకరించాలని కోరారు. అనంతరం మండలకేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి జోగురామన్న చిత్ర పటాలకు పాలభిషేకం చేశారు. పటాకులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు . మండల ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుంట రఘుకుల్ రెడ్డి, టీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుదాంరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు బండి సుదర్శన్, మంగేశ్ ఠాక్రే, నాయకులు సంజేయ్‌కాడే తదితరులు పాల్గొన్నారు. మండలంలోని సాంగిడి గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు, రైతులు సంబురాలు జరుపుకున్నారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సంక్షోభాన్ని సవాల్‌గా తీసుకొని ప్రభుత్వం ఆనతికాలంలోనే అద్భుతాన్ని ఆవిష్కరించిందన్నారు. తెలంగాణలో కరెంట్ కోతలు ఇప్పుడు ప్రజలు మరిచిపోయారన్నారు. 24 గంటల పాటు విద్యుత్ సరఫరాతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ యూత్ నాయకులు కన్నల మహేందర్, వీడీసీ ఉపాధ్యక్షుడు మిలింద్, నాయకులు బెదోడ్కర్ రాంకిషన్, కిషన్‌నాగరే, సామావిలాస్ రెడ్డి, గణపత్‌వార్ నారాయణ, దేవురావు, దాదారావు, శ్యాంరావుమాలేకర్, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి బీఎస్ఎన్ఎల్ మెగా మేళ

ఆదిలాబాద్ టౌన్: పాత ఉమ్మడి జిల్లాలో బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి 6 వరకు మెగా మేళా నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జనరల్ మేనేజర్ నాగిరెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులకు మరిన్ని సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 29 కేంద్రాలను ఏర్పాటు చేసి మెగా మేళను నిర్వహిస్తు న్నామన్నారు. ఉచితంగా సిమ్‌కార్డులను పంపిణీ చేయ నున్నామని వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ వినియో గించే వారికి రూ. 429 రిచార్జీ చేయిస్తే ప్రతీ రోజు ఒక జీబీ, అన్‌లిమిటెడ్ కాల్ సర్వీస్ 84 రోజుల పాటు అందిస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా రూ.485 రిచార్జీ చేయిస్తే అన్‌లిమిటెడ్ కాల్స్‌తోపాటు ఒక జీబీ డాటతో రోమింగ్ చార్జీలు లేకుండా సేవాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా కేవలం రూ.45 ల్యాండ్‌లైన్ కనెక్షన్ ఇస్తున్నటు తెలిపారు.త్వరలోనే 4జీ ఇంటర్‌నెట్ సేవలను అందుబాటు తీసుకు రానున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

ఇష్టపడి చదవి ఉన్నత స్థాయికి ఎదగాలి

నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరజ్

ఎదులాపురం :విద్యార్థులు ఇష్టపడి చదవి ఉన్నత స్థాయికి ఎదగాలని నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్‌లో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది ప్రముఖ ఉపాధ్యాయులచే రచించబడిన ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకోసం ప్రత్యేకంగా ఈ పుస్తకాలను రూపొందించామని చెప్పారు. ప్రభుత్వం ఉర్దూ భాషను రెండో అధికార భాషగా పరిగణిస్తున్నారని ఆయన వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని బాలక్‌మందిర్, ఖిల్లాపాఠశాల, గెజిటెడ్ నెం1 పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు 250 పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఫారుఖ్ హైమద్, మాజీ కార్పొరేటర్ షఖీల్‌హైమద్, యూసుఫ్ బేగ్, షాయద్ ఖన్, ఖలీం, అశోక్ పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసున్న నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుసెన్ మేరజ్

నేడు మాల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్ టౌన్ : మాల సంక్షేమ సంఘం 2018 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు ప్రహ్లాద్ తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన క్యాలెండర్‌ను జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవనంలో ఆవిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న, ఎంపీ గోడం నగేశ్ , బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, మున్సిపాల్ చైర్‌పర్సన్ రంగినేని మనీష తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూరం భగవాండ్లు, నాయకులు నల్ల రాజేశ్వర్, ఊశన్న, జోజన్న పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00	MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM	Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00	ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM	Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45	ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM	T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10	Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM	ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50				GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
				ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

తెగ తాగేశారు..!

- కొత్త సంవత్సరం వేళ మందేసి చిందేసిన యువత
- జిల్లాలో ఒక్క రోజే రూ.2.20 కోట్ల మద్యం విక్రయాలు
- ఎక్సైజ్ శాఖకు పది రెట్ల ఆదాయం



ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : 2017కు వీడ్కోలు పలుకుతూ 2018కి స్వాగతం తెలిపేందుకు డిసెంబర్ 31న యువత జోరుగా.. మందేసి చిందేసింది. కొత్త సంవత్సర వేళ పేద, ధనిక తేడా లేకుండా రాత్రంతా మద్యం మత్తులో తాగి ఊగారు. ఆదివారం సాయంత్రం నుంచే మందు, విందులతో మునిగి తే లారు. కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా.. భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి. ఎక్సైజ్ శాఖకు భారీగా ఆదాయం సమకూరింది. రోజు వారి విక్రయా ల కంటే గణనీయంగా అమ్మకాలు జరిగాయి. ఏకంగా 10 రెట్ల మద్యం అమ్మకాలు జరుగడం గమనార్హం. మరోవైపు మాంసం, స్వీట్లు పెద్ద ఎత్తున అమ్ముడుపోయాయి.

31న జిల్లాలో రూ.2.20 కోట్ల ఆదాయం..

నూతన ఆదిలాబాద్ జిల్లాలో 28 వైన్స్‌లు, 12 బార్లు ఉన్నాయి. 2016 డిసెంబర్‌లో లక్షా 35వేల 49 ఐఎంఎల్ కేసులు, 52వేల 598 బీర్ కేసుల విక్రయాలు జరిగాయి. వీటి ద్వారా రూ.49.26 కోట్ల ఆదాయం సమకూరింది. 2017 సంవత్సరంలో లక్షా 58 వేల 96 ఐఎంఎల్ కేసులు, 83,414 బీరు కేసులు అమ్ముడుపోయాయి. వీటి ద్వారా ఆదాయం 65.093 కోట్ల ఆదాయం సమకూరింది. 2016 డిసెంబర్ 31న ఆబ్కారి శాఖకు రూ.1.20 కోట్ల ఆదాయం రాగా, 2017లో ఒక్కరోజే రూ.2.20 కోట్ల ఆదాయం పెరిగింది. కోటి రూపాయల ఆదాయం అదనంగా సమకూరింది.

31న రూ.3.18 కోట్ల మద్యం విక్రయాలు..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 160 వైన్సులు, 24 బార్లు, ఒక క్లబ్ ఉంది. వీటి పరిధిలో ప్రతినెలా సగటున మద్యం విక్రయాలు 20911 ఐఎంఎల్ కేసులు విక్రయం కాగా..బీర్లు 90072 కేసులు విక్రయాలు జరుతున్నాయి. సగటున ఆదాయం రూ. 71కోట్లు వస్తోంది. జిల్లా ప్రజలు 2017 సంత్సవరానికి వీడ్కోలు పలుకుతూ 2018కి స్వాగతం తెలిపేందుకు వయోభేదం లేకుండా మందు, విందు పార్టీలు జోరుగా చేసుకున్నారు. ఉదయం నుంచే బార్లు, వైన్సుల వద్ద బారులుతీరి రాత్రంతా మందేసి చిందేశారు. దీంతో జిల్లాలో మద్యం విక్రయాలు జోరుగా కొనసాగాయి. 2016 డిసెంబర్ 31న 5452 ఐఎంఎల్ కేసులు, బీర్లు 3000 కేసులు అమ్ముడు పోయాయి. రూ.2.30 కోట్ల ఆదాయం వచ్చింది. 2017లో 6970 ఐఎంఎల్ కేసులు, బీర్లు 4613 కేసులు అమ్ముడు పోగా.. రూ.3.28 కోట్ల అదాయం వచ్చింది. గతంతో పోల్చుకుంటే 2017 సంవత్సరంలో రూ.కోటి ఆదాయం అదనంగా వచ్చింది. 2016 డిసెంబర్ నెలలో 163564 ఐఎంఎల్ కేసులు, బీర్లు 90072 కేసులు విక్రయించగా.. రూ. 71.26కోట్లు ఆదాయం వచ్చింది. 2017లో 209115 ఐఎంఎల్ కేసులు విక్రయం కగా.. బీర్లు 18392 కేసుల విక్రయాలు జరిగాయి. రూ. 95.63 కోట్ల అదాయం వచ్చింది. సగటున నెలవారి ఆదాయంతో పోల్చుకుంటే సేల్ విలువ 34 శాతం పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారుల గణంకాలు చెబుతున్నాయి.

జోరుగా స్వీట్లు, మాంసం అమ్మకాలు..

నూతన సంవత్సర ఆగమనం సందర్భంగా జిల్లా ప్రజలు ఆదివారం సంబురాలు జరుపుకున్నారు. 2017కు వీడ్కోలు పలుకుతూ 2018ని స్వాగతించేందుకు యువత పార్టీలు చేసుకున్నారు. ఇందుకు వ్యా పారులు ఒక రోజు ముందుగానే పెద్ద ఎత్తున కేకులు తయారు చేశారు. బేకరీల వద్ద వ్యాపారులు ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఒక్కొక్కరు ఒక్కో ఆఫర్ పెట్టడం, కొందరు ప్రత్యేక డిస్కౌంట్లు ఇవ్వడంతో వ్యాపారం భారీగా సాగింది. చికెన్ 65, చికెన్ లాలిపప్, లెగ్‌పీస్, మటన్ మంచూరియా, చికెన్ కబాబ్, మటన్ కబాబ్, బిర్యానీ కొనుగోలు చేసిన వారికి ప్రత్యేక ఆఫర్లు ఇచ్చారు. వివిధ రకాల వంటకాలు చేసి రూ.60 నుంచి రూ.120కి ప్లేట్ చొప్పున విక్రయించారు. దీంతో ఒక్క రోజులో కోట్లలో వ్యాపారం జరిగింది. అర్ధరాత్రి 12గంటలకు యువత కేక్‌లు కట్‌చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఆ తర్వాత బాణసంచా కాలుస్తూ కేరింతలతో సందడి చేశారు. డీజేలను ఏర్పాటు చేసుకొని నృత్యాలు చేశారు. బంధువులకు, స్నేహితులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు పూతన సంవత్సర శుభాకాంక్షలను ఒకరికొకరు తెలుపుకున్నారు. ఒక్కరోజే రూ.కోట్లు వ్యాపారం జరిగింది.

ఆలయాలు కిటకిట



మొక్కులు తీర్చుకుంటున్న మహిళలు



హారతి ఇస్తున్న అర్చకుడు

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం జిల్లాలోని పలు ఆలయాల్లో భక్తుల తాకిడి పెరిగింది. ఉదయం 6గంటల నుంచి భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. పట్టణంలోని శివాలయాలు, మురళీకృష్ణ ఆలయం, పోచమ్మ ఆలయం, రామ్‌మందిరం, హనుమాన్, కన్యకా పరమేశ్వరీ, గణేశ్ మందిరాలు, సాయి బాబా ఆలయాల వద్ద భక్తుల తాకిడి కనిపించింది. ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు అభిషేకం నిర్వహించారు. ఆలయాల వద్ద బంధువులకు, స్నేహితులకు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాల కమిటీ సభ్యులు ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని గంగపుత్ర శివాలయం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఇబ్బందులు కలుగకుండా బారీకేడ్లను ఏర్పాటు చేశారు. పలు ఆలయాల్లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు రోడ్లన్నీ రద్దీని తలపించాయి. ఈ నేపథ్యంలో ఎస్పీ విష్ణు వారియర్ ఆలయాల వద్ద, కలెక్టర్ చౌక్, గాంధీ చౌక్, శివాజీ చౌక్, అంబేద్కర్ చౌక్ వద్ద భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.



దర్వనం కోసం బారులు తీరిన భక్తులు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

తెలంగాణచౌక్: రైతును రాజు చేయాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని, వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్తు సరఫరా చారిత్రాత్మక నిర్ణయమని టీఆర్ఎస్ మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు అడ్డి భోజారెడ్డి అన్నారు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగానికి కూడా 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నందున జిల్లా కేంద్రంలోని రాష్ట్ర మంత్రి జోగు రామన్న నివాసంలో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని అధ్యయనం చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు గణపతిరెడ్డి, జోగు ఫౌండేషన్ చైర్మన్ జోగు ప్రేమేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్, కౌన్సిలర్లు సత్యనారాయణ, ప్రకాశ్, టీఆర్ఎస్ నాయకులు సాజిదొద్దీన్, ఖయ్యూం, ఇజ్జగిరి నారాయణ, రాజేశ్, పూసం ప్రభాకర్, అడప తిరుపతి పాల్గొన్నారు. మావల సర్పంచ్ ఉష్కం రఘుపతి, మండల అధ్యక్షుడు నల్ల రాజేశ్వర్ ఆధ్వర్యంలో మావవ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రి జోగురామన్న ఫ్లెక్సీలకు రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు.

శిశు మందిరాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య

తానూరు : శిశు మందిరాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని విద్య భారతి దక్షణ మధ్య క్షేత్ర సహా సంఘటక్ కార్యదర్శి జగదీశ్ జీ అన్నారు. సోమవారం ముథోల్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల స్థాయి పరిశీలించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసు కున్నారు. ప్రకృతిలో ఎక్కువగా పూజించాల్సిన దేవతల్లో సూర్య భగవానుడేనన్నారు. అందరికీ సూర్య అష్టకం రావాలన్నారు. మానవునిలో ఉన్న శక్తిని సూర్య భగవానుడు వెలికి తీయాలని ప్రార్థించారు. విద్యార్థులకు శ్రీజ్ఞానసరస్వతీ అమ్మవారి రూపాలను క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నామాల భోజన్న సుదర్శన్, మానాజీ, ఆచార్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసులకు 'నూతన' కానుక

• 40 మంది కానిస్టేబుళ్లకు ఉద్యోగోన్నతులు • ఎస్పీ విష్ణు వారియర్

ఆదిలాబాద్ అర్బన్, నమస్తేతెలంగాణ : జిల్లా పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా 40మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్పీ విష్ణు వారియర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం నిర్వహించారు. కేకును కట్‌చేసి పోలీసులకు స్వీట్లు తినిపించారు. పదోన్నతి పొందిన కానిస్టేబుళ్లకు చిహ్నాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సర గుర్తింపుగా జిల్లాలో ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న 40 మంది కానిస్టేబుళ్లకు హెడ్‌కానిస్టేబుళ్లుగా ఉద్యోగోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు పదోన్నతులు పొందిన కానిస్టేబుళ్లకు చిహ్నాలను అలంకరించామన్నారు. నూతన సంవత్సరంలో పోలీసులు ఉత్సాహంగా పనిచేసి జిల్లాకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. నూతన పోలీస్ వ్యవస్థను అమలు చేస్తోందని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పోలీసులకు అందబోతుందని తెలిపారు. కమ్యూనికేషన్ వ్యవస్థ, నూతన పెట్రోలింగ్ వాహనాలు, నూతన ట్రాఫిక్ కంట్రోలింగ్ సిస్టం, వివిధ రంగాల్లో భారీ మార్పులు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సాదు మోహన్ రెడ్డి, డీఎస్పీలు నర్సింహరెడ్డి, వెంకటేశ్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎస్పీ విష్ణు వారియర్


ఉద్యోగికి చిహ్నం అలంకరిస్తున్న ఎస్పీ విష్ణు వారియర్

కూరగాయల ధరలు కిలోకు (సోమవారం నాటి ధరలు)

టమాట	రూ.10
పచ్చిమిర్చి	రూ.40
వంకాయ	రూ.20
బీరకాయలు	రూ.35
బెండకాయ	రూ.40
దొండకాయ	రూ.30
కాకరకాయ	రూ.40
చిక్కుడుకాయ	రూ.40
గోరుచిక్కుడు	రూ.40
సొరకాయ	రూ.25
షిమ్లా మిర్చి	రూ.60
పత్తాగోబి (క్యాబేజీ)	రూ.30
పూగోబి	రూ.40
ఆల్చింతకాయ	రూ.40
క్యారెట్	రూ.60
దోసకాయ	రూ.40
వెల్లుల్లి	రూ.60
ఉల్లిగడ్డలు	రూ.40
ఆలు	రూ.20
అల్లం	రూ.40
ఆకుకూరలు	రూ.5కి ఒక కట్ట
కొత్తిమీర	రూ.5కి కట్ట

చికెన్ ధరలు.. కిలో

బాయిలర్	200
పౌల్ట్రీ	150

ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే బస్సులు

సర్వీస్‌నెం.	సమయం	బస్సుపేరు
7901	4.30 (ఏఎం)	సూపర్‌లగ్జరీ
7903	7.00 (ఏఎం)	సూపర్‌లగ్జరీ
7935	8.00 (ఏఎం)	సూపర్‌లగ్జరీ
7907	9.00 (ఏఎం)	సూపర్‌లగ్జరీ
7909	10.00 (ఏఎం)	సూపర్‌లగ్జరీ
7911	11.00 (ఏఎం)	సూపర్‌లగ్జరీ
7939	12.00 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7913	01.00 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7915	02.30 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7917	05.00 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7919	09.00 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7921	11.00 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7925	11.30 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7923	12.00 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7929	12.30 (ఎఎం)	సూపర్‌లగ్జరీ

ఆదిలాబాద్ నుంచి ఉట్నూర్ మీదుగా హైదరాబాద్‌కు వెళ్లే బస్సుల వివరాలు

7929	07.30(ఎఎం)	సూపర్‌లగ్జరీ
7937	10.15(ఎఎం)	సూపర్‌లగ్జరీ

రాజధానికి వెళ్లే ఏసీ బస్సులు
ఆదిలాబాద్-హైదరాబాద్

7943	05.30(ఎఎం)
7960	03.00(పీఎం)
7905	11.15(పీఎం)

గరుడ ఏసీ బస్సు

1142	05.00(ఏఎం)
1138	01.30(పీఎం)
1140	11.45(పీఎం)

ఆదిలాబాద్ నుంచి గుంటూరుకు వెళ్లే బస్సుల వివరాలు..

7947	02.00(పీఎం)	సూపర్‌లగ్జరీ
7975	03.30(పీఎం)	సూపర్‌లగ్జరీ
7951	07.00(పీఎం)	సూపర్‌లగ్జరీ

ఆదిలాబాద్ నుంచి వరంగల్ వెళ్లే బస్సు వివరాలు

7963	12.30(పీఎం)	ఎక్స్‌ప్రెస్ వయా ఉట్నూర్
7965	07.00(పీఎం)	ఎక్స్‌ప్రెస్ వయా నిర్మల్

బంగారం ధరలు

గ్రాములలో	ధర
బంగారం 10 గ్రాములు	రూ.32000
వెండి 10 గ్రాములు	రూ.400

రైళ్ల వేళలు

రైలు పేరు	ఎక్కడి నుంచి ఎక్కడికి	బయల్దేరు సమయం
దీక్షభూమి ఎక్స్‌ప్రెస్	కొల్హాపూర్ టు ధన్‌బాద్	ఉ.2.05
పాట్నా ఎక్స్‌ప్రెస్	పాట్నా టు పూర	ఉ.2.10
ప్యాసింజర్	ఆదిలాబాద్ టు పర్లి	ఉ.4.00
నాందేడ్ స్పెషల్	ఆదిలాబాద్ టు నాందేడ్	ఉ.7.30
నందిగ్రామ్ ఎక్స్‌ప్రెస్	నాగ్‌పూర్ టు ముంబై	మ.1.05
ప్యాసింజర్	ఆదిలాబాద్ టు పూర	మ.3.15
కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఆదిలాబాద్ టు తిరుపతి	రా.8.15
పాట్నా ఎక్స్‌ప్రెస్	పూర్ణ టు పాట్నా	రా.10.15
దీక్షభూమి ఎక్స్‌ప్రెస్	ధన్‌బాద్ టు కొల్హాపూర్	ఉ.10.00 (మంగళ)
సంత్రగాంచి ఎక్స్‌ప్రెస్	సంత్రగాంచి టు నాందేడ్	ఉ.2.30 (గురు)
సంత్రగాంచి ఎక్స్‌ప్రెస్	నాందేడ్ టు సంత్రగాంచి	ఉ.5.45 (సోమ)

రేడియోలో నేటి కార్యక్రమాలు

ఉదయం 7.15	అంబటాల్ల సంగతులు
సాయంత్రం 6.25	గిరిపదం
రాత్రి 7.15	కిసాన్‌వాణి
రాత్రి 9.20	పుస్తకంతో
రాత్రి 9.35	మనపురాణం

సినిమాలు

నటరాజ్	హలో
నటరాజ్ డీలక్స్	టైగర్ జిందాహై
మహేశ్వరి	ఎంసీఏ
గణేశ్	టు కంట్రీస్

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

మంత్రి జోగు రామన్నకు శుభాకాంక్షల వెల్లువ

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగురామన్నకు నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆయన స్వగృహంలో శుభాకాంక్షలు తెలుపడానికి అధికారులు, నాయకులు తరలివచ్చారు. బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, పట్టణ డీఎస్పీ కె. నర్సింహారెడ్డి, డీసీసీబీ చైర్మన్ ముడుపు దామోదర్‌రెడ్డి, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనీష, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అశోక్, ఇతర నాయకులు మంత్రికి పుష్పగుచ్ఛాలందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి కేక్‌ను కట్ చేసి బోథ్ ఎమ్మెల్యే, నాయకులకు పార్టీ కార్యకర్తలకు తినిపించారు. మంత్రికి ఆదిలాబాద్ జడ్పీటీసీ ఇజ్జగిరి అశోక్, ఎంపీపీ నైతం సుక్‌లాల్, మండల ఉపాధ్యక్షుడు గంగాధర్, మావల సర్పంచి ఉష్కం రఘుపతి, తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి జోగురామన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరు సుఖశాంతులతో జీవించడానికి తమ ప్రభుత్వం వివిధ పథకాల రూపకల్పన చేస్తుందన్నారు. జిల్లాను మరింత అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్ధంగా ఉన్నారన్నారు.

వివిధ సంఘాలు..

తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు అశోక్, వనజారెడ్డితో పాటు సంఘంలోని వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉద్యోగులు మంత్రికి పుష్పగుచ్ఛాలందించి కేక్‌కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మైమూద్, అశోక్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లాలో పేరున్న వ్యాపారస్తులు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రి జోగు రామన్నకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు




జిల్లా అభివృద్ధికి కంకణబద్ధులు కావాలి

- నూతన సంవత్సరం సందర్భంగా అధికారులకు సూచన
- కలెక్టర్‌కు అధికారులు, పార్టీ నాయకుల శుభాకాంక్షలు

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను కలెక్టర్ దివ్య తెలిపారు. సోమవారం క్యాంపు కార్యాయంలో వివిధ శాఖల ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. 2018 సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగ పండాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అభిలాషించారు. నూతన సంవత్సరంలో జిల్లా అధికారయంత్రాం గం జిల్లా అభివృద్ధికి కృషిచేయాలన్నారు. విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందిస్తామని సూచించారు. అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. రైతులు సమస్యలు తెలుపడానికి కార్యాలయాల చుట్టూ తిరుగకుండా త్వరలో రైతు మిత్ర హెల్ప్‌లైన్‌ను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభు త్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నా రు..ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కృష్ణారెడ్డి, డీఆర్‌డీవోపీడీ రాజేశ్వర్ రాథోడ్, ఇన్‌చార్జి రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ ఉన్నారు.



కలెక్టర్ దివ్య

కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో..

నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం క్యాంపు కార్యాలయంలో ఉద్యోగులు, టీఆర్‌ఎస్‌నాయకులు, కులసంఘాల నాయకులు కలెక్టర్ దివ్వను కలిసి పుష్పగుచ్ఛం అందజేసీ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ ఉద్యోగులకు, కులసంఘాలు, టీఆర్‌ఎస్ట నాయకులకు స్వీట్లు పంచి పెట్టారు. మార్కెటింగ్ ఏడీ శ్రీనివాస్, జడ్పీసీఈవో జితేందర్ రెడ్డి, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు, టీఆర్‌ఎస్ నాయకులు సాజిదొద్దీన్ , మున్సిపల్ కౌన్సిలర్లు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు ఉన్నారు.

రాష్ట్ర రోప్ స్కిప్పింగ్ జట్టు మేనేజర్‌గా వెంకటరమణ

ఎదులాపురం: స్కూల్‌గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఢిల్లీలోని చత్రసాల్ స్టేడియంలో ఈ నెల 3నుంచి 9వరకు జరుగనున్న జాతీయ స్థాయి పాఠశాలల అండర్ 17,19 పోటీల్లో పాల్గొనే తెలంగాణ రోప్ స్కిప్పింగ్ జట్ల మేనేజర్‌గా మన్నూర్‌లో పనిచేస్తున్న పీఈటీ బి. వెంకటరమణను నియమించారు. తెలంగాణ నుంచి జాతీయ స్థాయి పాఠశాలల్లో పాల్గొనే అండర్17 జట్టుకు ఆయన మేనేజర్‌గా వ్యవహరించనున్నారు. అలాగే 19 జట్టుకు కోచ్‌గా మావలలోని ఎస్‌ఆర్‌ప్రైం పాఠశాలలో పనిచేస్తున్న పీఈటీ కే. కల్యాణ్‌ను, అండర్ 17 జట్టు కోచ్‌గా గెజిటెడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నం.1లో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న హరిచరణ్‌ను నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యూకేషన్, రాష్ట్ర పాఠశాలల క్రీడా సమాఖ్య నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వీరు తెలంగాణ జట్ల వెంట సోమవారం ఢిల్లీ బయలు దేరి వెళ్లారు. రాష్ట్ర జట్టుకు కోచ్, మేనేజర్‌లుగా ఎంపికైన వీరిని జిల్లా విద్యాశాఖాధికారి రవికాంత్ రావ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు బి.గోవర్దన్ రెడ్డి ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు బాబురావ్, జక్కుల శ్రీనివాస్, పేటా సంఘం అధ్యక్షుడు పార్థసారథి పీఈటీలు దయానంద్‌రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.



రాష్ట్ర జట్లకు కోచ్, మేనేజర్‌గా ఎంపికైన వెంకటరమణ, కళ్యాణ్